"శ్రీరి మీ అఘాయిత్యమూ!......ఆఖరికి ఇస్త్రీ పంచ కట్టుకునే తయారవుతున్నారూ పూజకు?"

"—అంటే ఇస్త్రీపంట్లాం తొడుక్కోవాలేదనా నీ కోరిక?"

"అబ్బే! ఉల్లెన్ సూటు వేసుకోలేదని! లేకపోతే-నేను నిన్న ఉతికి పెట్టిన మీ మడిపంచ ఉతికి ఆరవేశానుగదా-"

"మనసు నిశ్చలంగా వుండాలి గానీ మడి సంచేవిటి సరోజా?" అన్నాడు శేషగిరి సీరియస్‌గా.

"అబ్బో! ఎంత వేదాంతమో!" అని సరోజ నెమ్మదిగా, ఆయాసంతో నవ్వుతుంటే - పూలతో, పండ్లతో నిండిన చెట్టు చిన్న గాలికి అల్లలాడినట్లనిపించింది శేషగిరికి.

"సరేసరే! ఇహనయినా పూజకానివ్వండి!" అంటూ వంటింటివైపు రెండడుగులు వేసింది సరోజ.

"సరోజా! సరోజ్! సంధ్యావందన పుస్తకం ఏమయింది..."

"ఘోరం! మహాఘోరం! పచ్చిబ్రాహ్మణుడై పుట్టి సంధ్యావందనం మరిచిపోవడం...... హుం...!"

"మరి పెళ్ళయిన తర్వాత ఈ రెండేళ్ళ కాలంలో పొరబాటు నయినా పంచపాత్రా ఉద్ధరిణీ ముట్టుకున్నారా?"

"ఇంతకూ మీ సంధ్యావందనానికి ఇప్పుడొచ్చిందంటారు?"

"-అని కాదనుకో.-అయినా ఇవాళ వినాయక చవితికదా, రెండు మూడు రోజుల ముందు చిన్న వార్నింగ్ ఇచ్చివుంటే కాస్త రిహార్సల్సు వేసుకుని వుందునుగా!"


"ఆ! ఉంటారుంటారు!...ఇదిగో మీ గాయిత్రీగదు! ఆ ప్రక్కన వ్రతకల్పం, అక్షింతలు, గంధం, పూలూ వుంచాను. ఇటు ధూపమూ, దీపమూ..."

తల పైకెత్తాడు శేషగిరి. తడి ఆరని జుత్తును వదులుగా ముడేసుకుని, పట్టుచీర కొంగును నడుములో చెక్కుకుని తెల్లగా పసుపు పూసిన మొహంమీద వెలుగుతున్న కుంకుమబొట్టుతో నిల్చున్న సరోజను చూసి- 'గృహిణి అనగా ఈమెయే' అని నిర్వచించుకున్నాడు సరోజానాథుడు.

"పూజారి మహాశయా! నా వైపు చూడడం మాని, దయచేసి ఆ జంధ్యాన్నిటు ఎడమ భుజం మీదుగా వేసుకుంటారూ?"

"ఏవిటీ?..." శేషగిరికి అప్పుడుగాని బోధపడలేదు—తన జంధ్యం అపసవ్యంగా వుందని. జంధ్యానికి స్థానచలనం కలిగిస్తూ "క్షంతవ్యుడిని సరోజా క్షంతవ్యుడిని! ఏదీ ఈ జంధ్యం అలవాటు కూడా ఇటీవల తప్పిందిగా...

"తప్పని దేవిటి లెండి! తమరు పూజ మొదలెట్టండి" అని అక్కడనుంచి సరోజ



రంగారావ్

వెళుతుంటే శేషగిరికి గ్రీష్మంలో హిమానీ నదం గుర్తు వచ్చింది.

శేషగిరి పూజ ప్రారంభించాడు—కొండ మీద కెక్కుతున్న పాతబస్సులా.

రెండు రోజుల తర్వాత రాత్రి భోజనాలయ్యాయి.

"అయితే రేపు స్టేషనుకు వెళ్ళక తప్పదంటావ్?"

"అయ్యోరామా! మళ్ళీ మళ్ళీ అడుగుతారేం?"

"అబ్బే..." అని ఒక్క నిముషం పూరుకుని..."హూం! జీవితం ఎప్పుడూ హాయిగా ఎలా వుంటుందీ?" అన్నాడు శేషగిరి.

"ఏం? ఇప్పుడు మా అత్తయ్యగారు రావడం అంత చేదుగా వుందేం?"

"ఇంకా నయం! మీ అత్తయ్యగారితో పోలిస్తే కాకరకాయలు చక్కెరకేళీలనిపించవూ?"

"చాలా లెండి. ఆవిడ రాకపోతే మనకు ఆమాత్రం చేసిపెట్టేవాళ్ళెవ్వరూ?"

"...ఏంవసుందో గాని...నాకుమాత్రం ఆదేదో అయిపోయి ఆ వైధవాయి బయట పడేదాకా మనసులో మనసుండదు సరోజా!"

"అయితే అబ్బాయే నన్నమాట?"

"నిస్సందేహంగాను! మా కుటుంబంలో ఎప్పుడూ ప్రథమ సంతానం అబ్బాయితే సుమా!" అన్నాడు శేషగిరి సగర్వంగా.

"ఆ సంగతి నాకు తెలియదుగాని-మా ఇంట్లోమాత్రం ఎప్పుడూ అమ్మాయిలే పుడతారట!"

"అదిగో అదిగో! ఇక్కడకూడా ప్రతి పక్షం లేవదీస్తున్నావూ?"

"అబ్బే! అబ్బే! అబ్బాయే ననుకుందాం గాని...ఇంతకూ పేరేం పెట్టదలచుకున్నారూ?"

"పేరుకేమూ! ఎన్నిక జరిగిపోయి, 'శ్రీ సాల్యూరున్'ని సీల్డు కవర్‌లో ఉంచడం అయిపోయిందికే!"

"అబ్బో! అంతలావు రహస్యమయితే తమతోనే వుంచుకోండి!" అని పక్కకు ఒత్తిగిల్లి పడుకోబోయింది సరోజ.

"అయినా సరోజా! కప్పాద్దున స్టేషనుకు నాతో పాటు నీవూ రాకూడదూ?"

"రావాలనే వుందండీ! కానీ...రోజులు అవ్వొస్తున్నాయి గనుక ఎక్కడాలా తిరగాలూ, కుదుపులూ అవీ వుండకూడదని చెప్పిందిగా మిస్. భువనేశ్వరి?"

మంచంమీదనుండి లేచివెళ్ళి చాపమీద పడుకున్న శేషగిరి స్వప్నసీమలో—ఆ రాత్రి—దొండపండులాటి అబ్బాయీ, దానిమ్మగింజలాటి అమ్మాయీ దాగుడు మూతలాడుకున్నారు.

—మరునటిరోజు పొద్దున్న—

అయిదుగురు పిల్లల్ని కన్న రిటైర్డు మాతా తిలకమూ, ఐదు పదులు దాటిన అనుభవజ్ఞురాలూ, అధునాతనత్వం అర్థమయీ సనాతనత్వం వదిలిపెట్టని పూర్వసువాసినీ, సంవత్సరానికి సగటున పది పురుళ్ళయినా పోయడం హాబీగాగలది, సరోజనాన్నకు చేలు విడిచిన చెల్లెలూ—అయిన సామ్రాజ్యమ్మగారు సెంట్రలు సెషనులో అడుగుపెట్టింది.

ఆవిడతో పాటు $6' \times 2\frac{1}{2}' \times 1'$ సైజు ట్రంకు ఒకటి—దిగింది.

'అసలు రైలే రాకపోవచ్చు! అథవా రైలొచ్చినా ఆవిడ రాకపోవచ్చును'— అన్న ఆశాజ్యోతిలాటిదేదో వెలిగిస్తున్న శేషగిరి, ఆమెను గుర్తుపట్టి, ఆశాజ్యోతిని ఆర్పుకుని, ఎంగిలి మింగుతూ ఆవిడ ప్రక్కకు చేరాడు.

—"ఓ...వచ్చేశారే?" అన్నాడు శేషగిరి అనురాగంతో.

"ఆ!" అంది సామ్రాజ్యమ్మ. ఎలిజబెత్ రాణి, వాళ అమ్మ ప్రభృతుల ఠీవి, గాంభీర్యం, గ్రటాగురించి సామ్రాజ్యమ్మకు పుత్రికాలుగానీ తెలుసుకుంటుంటారని ఆవిడ కనబడ్డోకడు—హిస్టరీ లెక్చరరు అంటాడు.

"ఎవరికోసం చూస్తున్నావు? ఇంకెవ కయినా రావాలా?"

"ఇంకోడు రావడ మెందుకూ? నేను చూస్తున్నది పోర్టరుకోసం..."

"ఓస్! ఈ ఒక్క ట్రంకుపెట్టికోసం పోర్టరా! అయినా మీ పట్నవాసంవాళ్ళు..." అన్న తన విమర్శలో మింగలేగాన్ని శేషగిరి కేంద్రవాడీ ఉండలానికి వదిలేసి, సామ్రాజ్యమ్మ ఆ ట్రంకును అవలీలగా శ్రీరామచంద్రుడు శివధనుస్సును అందుకున్నట్టు—కింగ్ కాంగ్ పూలగుత్తిని తీసుకున్నట్టు—చేతిలోకి తీసుకుంది.

"అరెరె! మీరు తీసుకోవడ మేమిటి! నేనున్నానుగా—ఇలా తెండి!" అని గంభీరంగా ఆ పెట్టె నందుకున్నాడు శేషగిరి.

సామ్రాజ్యమ్మ ఆ ట్రంకును వదిలింది; ముందుకు కదిలింది.

శేషగిరి కుడిభుజం దగ్గర వున్న బంతి గిన్నె కీలులో—బంతిభాగం గిన్నె భాగానికి విడాకులిచ్చేసినట్లనిపించింది. ఆ పెట్టె—అది పెట్టేనా! అందులో—నాలుగు పర్వతాలూ, రెండు ఇనుప, ఒక పటేల్ పాసింజరూ, మూడురు టెక్కట్టులేని ప్రయాణీకులూ కూచున్నట్లుంది.

పదారు గజాలు ముందాగి, వెనక్కు తిరిగి, సామ్రాజ్యమ్మ అడిగింది—"ఏమన్నాయ్...వెనక్కు వస్తావేం? పెట్టె బరువుగా వుందేమిటి?"



"అబ్బే! ఇదేం బరువూ!" అన్నాడు శేషగిరి, ఆ వంటి గొరవానికి ఉండవలసిన కనీసపు బరువుకన్న చాల తక్కువయిపోయినట్లు.

"ఆ! అదే నేనంటున్నది కూడా! అనవసరంగా పోర్టరుకు డబ్బు తగలేయ డందేనికి? అని సామ్రాజ్యమ్మ టికెట్ కలెక్టర్ చేతికి టిక్కెట్టు నిచ్చేసి గేటుదాటింది.

శేషగిరికూడా ప్రాణావ్వంతో కూడదీసుకుని గేటును సమీపించాడు. జేబులోని ప్లాటుఫారం టిక్కెట్టును తీసి ద్దామన్న సదుద్దేశంతో ట్రంకును క్రిందికిదింపాడు శేషగిరి.

"ఫూల్!"

చేతులు నిమిరించుకుంటున్నాడు శేషగిరి.

"బ్లెండ్ ఫూల్!!"

శేషగిరి అదిరిపడ్డాడు; "ఎవ్వరూ—నేనా?" అన్నాడు, టిక్కెట్ కలెక్టరును చూసి

"ఆ...మీరే!" అన్నాడా మానవుడు. కేవలం ఆ రెండుముక్కలూ చెప్పడానికి చాలకాలం నుండీ కాచుకూర్చున్నట్లు.

'సరే...అంటే అన్నాడు పోనీలెదూ! చేతిలో ఈ పెట్టె ఒకటివుండగా వాడితో పోరాట మెందుకూ?" — అనుకుని టిక్కెట్టునిచ్చాడు శేషగిరి.

"నాలుగుకేవాల బరువున్న ఆ ట్రంకుని నా కాళ్ళమీద పెట్టబోవడంలో మీ ఉద్దేశం?" అన్నాడు టి. సి.

"ఉద్దేశమేమిటి హిందూదేశం! ఈ ట్రంకును ఓ పదిగజాలు మొయ్యండి! ఉద్దేశాలూ—సద్దేశాలూ నాలుగు రోజులదాక మీవంక రావు" అని ట్రంకునందుకున్నాడు శేషగిరి.

సామ్రాజ్యమ్మ జట్కా ప్రక్కన నిల్చుని వుంది. శేషగిరి గేటుబయటకు అడుగులు వేశాడు.

'పాపలా పశేకే పోరయరాదూ? పెంకె పోల్చి!' అని టికెట్ కలెక్టర్ ఘట్టిగా అనుకున్నట్టు వినిపించే—'సోదరా! టీసీవరా! రెపాకవాడు నీ పాలిటి కిలాటి పిన్నిగాద్దడు—చెరివాలు గేపి ట్రంకులతో పోర్టర్ల నమ్మో రోజాన వత్తా

కాక!' అనుకున్నాడు శేషగిరి.

పచ్చిచెడి కాయంకాని చిన్నదానికి. చేతులున్నా లేవట్లయింతర్వాత, చెమటతో చొక్కా విప్పుకు అతుక్కునిపోగా సామ్రాజ్యమ్మను పిలుచున్నాడు శేషగిరి—పెట్టి పమేతుడే. జట్కా ఎక్కారు.

—మూడోరోజు సాయంకాలం శేషగిరి ఆఫీసునుండి ఇంటికివచ్చాడు. గుమ్మంలో ఎదురయింది సామ్రాజ్యమ్మ.

"అబ్బాయ్...ఏమిటది?"

"పొట్లం!"

"అవి తెలుసు అందులో ఏమున్నాయీ?"

"జహాంగీరులు!"

"ఎందుకూ?"

"తినడానికి!"

"ఎవ్వరు?"

"సరోజ!"

"ఆ—ఆ...అందుకనే నేవడిగింది—!" అంటూ సర్వజ్ఞత్వంతో హసించింది సామ్రాజ్యమ్మ, ఇపుడు సరోజ ఇలాంటివి—అందులో హోటల్ వి—తినకూడదు."

"—అలాగని డాక్టరేమీ చెప్పలేదే?" అన్నాడు శేషగిరివచ్చి కోటు విప్పుతూ.

"దాని మొహం—అది చెప్పేదేమిటి! ఏదో నాలుగు పుస్తకాలు చదివేయగానే సరా?—"

శేషగిరి—ఆశ్చర్యంతో సామ్రాజ్యమ్మ వైపు తిరిగిచూశాడు—"అయితే మీకూ డాక్టరు ఘనశేఖరి నచ్చలేదన్నమాట..."

"నచ్చడం ఏమిటి, నచ్చకపోవడం ఏమిటి! నేనిక్కడ వున్నంతకాలం ఈ డాక్టరు వచ్చినా రాకపోయినా పరవాలేదు." అంటూ సామ్రాజ్యమ్మ తన స్వానుభవాల్ని సామర్థ్యాన్ని సవివరంగా చెప్పసాగింది—"ఆ...కేవలం ఆ మంగలి అచ్చమ్మ నేనూ వుంటేచాలు, ఎలా ప్రసవమయినా నిక్షేపంగా జరిగితీరవలసిందే! ఇప్పటికి కనీసం యాభై పురుళ్ళయినా పోసివుంటాను. తల్లీ పిల్లా సలక్షణంగా లేరని ఎవరినయినా చెప్పమను చూదాం—"

"—మీరే గనుక ఎం. డి. చదివివుంటే!" అన్న శేషగిరిని వినిపించుకోలేదు సామ్రాజ్యమ్మ.

"అందుచేత అబ్బాయ్! నా కెలాటి బెంగా అనవసరం! నేనున్నాను—"

"అయితే ఈ జహాంగీరులు మీరివాళ రాత్రి ఫలహారానికి వుంచుకోండి!" అన్నాడు శేషగిరి ఆమెమీద కలిగిన హఠాత్ ప్రేమతో.

"అవి అలా వుంచు...యిక, ఇంకోటుంది. ఎంతయినా మనం మానవులం..."

"అవునవును!" అన్నాడు శేషగిరి లుంగీ కట్టుకుని తువ్వాలు పైన వేసుకుంటూ.

"దీనికయినా మానవయత్నం చాలదు. దైవబలం కూడా వుండాలి..."

"ఆ వుండాలి వుండాలి"—'ఏదో ముసలావిడ అంటూంది, అననిద్దూ! పాపం ఈవిడను మొదట ఎంత అపార్థం చేసుకున్నానూ! ఈ మాటల ఇపుడు మనసుకు ఎంత ధైర్యం! ఆ ట్రంకులాటివి మూడు మోసినా ఈవిడ ఋణం తీర్చుకోలేను—' అనుకుంటున్నాడు శేషగిరి.

గాలిపటానికి దారం తెగింది; తటాకజలం మీద రాయిపడింది.—"అందుచేత... నేను ఈ మూడు రోజులనుండీ నీవొకడ చూస్తున్నాను. నీవేమో బొత్తిగా దేవుడి ధ్యాసే లేకుండా వున్నావు. మరీ అంతినాస్తికుడిలా వుండకూడదు. కాబట్టి నామాట విను. రేపటినుంచీ పొద్దున్న ఆరింటికల్లాగో మేలుకో. శుచిగా స్నానం అదీచేసి లలితాష్టోత్తరంతో పూజ చేయి. ఏం? సాయంకాలం ఆఫీసునుండి రాగానే నాతో బాటురా! ఇద్దరమూ నవగ్రహప్రదక్షిణ చేసివద్దాం...ప్రతీ శుక్రవారము అమ్మవారికి—"

'నాన్సెన్స్!' అందామనుకున్నాడు శేషగిరి.

"—సరోజ పసిపిల్ల-పాపం. దానికిది మొదటి కానుపు! అంతా సుఖంగానే జరిగిపోతుందనుకో. అయినా ప్రసవం ఒక గండంలాంటిది. అది కాస్తా గడిచి తల్లీ పిల్లడూ క్షేమంగా బయటపడ్డానికి మనం ఎన్నివిధాల వీలయితే అన్ని విధాలా ప్రయత్నించాలి!" అని సామ్రాజ్యమ్మ ముగించేసరికి, శేషగిరికి ఆమెమీద బోలెడు భక్తి కుదిరిపోయాయి. ఆమె వెనకాలే వంటింట్లోకి వెళ్ళి—" అయితే పిన్నిగారూ! ఆ నవగ్రహప్రదక్షిణ ఏదో ఇవాళినుంచే ఆరంభిస్తే—?" అని సూచించాడు.

"అలాగే కానిద్దాం ఏది...అమ్మాయి పక్కింటికెళ్ళిందీ - దాన్ని రానియ్యి"—

ఆరాత్రి.

"భక్తుడుగారు నిద్రపోయారేమిటి అపుడే?"

"ష్! ఆటే ఎగతాళిచేయకు! అంతా... కాలమహిమ!" అన్నాడు శేషగిరి పైకి చూస్తూ.

"కాలమహిమ కాదు, 'అబ్బాయి' మహిమ!...పుటకముందే ఆడిస్తున్నాడు నాన్నగారిని!"


"వెధవాయిని చెవులు పిండేస్తాను! లెంపలు వాయించేస్తాను..."

నవ్వలేక సరోజ నవ్వుతుంటే, తలకిందికి పీటను తీసుకుని వసారావైపు వెళుతున్న సామ్రాజ్యమ్మ—" అమ్మాయ్ సరోజా! నెలలునిండిన దానివి-అలా నవ్వుతావేం... అయినా నిద్రపోకుండా ఇంత రాత్రిదాకా మేలుకోవడమూ!" అని హెచ్చరించింది.

"అవునవును! పిన్ని చెప్పింది నిజం సరోజా. నీవు చాలజాగ్రత్తగా వుండాలి!"

"అబ్బో మా అత్తయ్యమాట జవదాటం లేదే మీరూ!" అని సరోజ అంటుంటే శేషగిరి తలవిల్చి తనచాపను చేరుకున్నాడు.

—మరునటిరోజు పొద్దున శేషగిరి ఆఫీసుకు వెళ్ళబోతుంటే సరోజ వచ్చింది. "నాకు కొంతపువ్వులు ఎర్రటివి కావాలి!"



"వారం క్రిందటగా పది అవున్సులు తెచ్చిచ్చానూ?"

"దానితో ఒక కుళ్ళాయి, రెండుజతల మేజోళ్ళు అల్లానుగా. పాత స్వెట్టర్ మెడ ఎగిరిపోయి వుంది—అందుకని."

"సరే సరే!— రెండేళ్ళ నుండీ నీ ఎదుట నిలబడుతుంటే ఒక్క మఫ్లరయినా అల్లిచ్చిన పాపాన పోలేదుగానీ...అబ్బాయి పుట్టకముందే వాడికన్నీ సిద్ధంచేసి పారేస్తున్నావు! ఊం...అదృష్టం వుండాలి దేనికయినా!"

"అవునుపాపం! అదృష్టం లేనిది మీకే!—కదూ?" అని సగర్వంగా శేషగిరిని పొగసంపింది సరోజ.

ఆరోజు సాయంకాలం శేషగిరి ఇంటికొచ్చేసరికి అతడిగదిలో అతడివస్తువు లేవీ లేవు. గదంతా శుభ్రంగా చిమ్మివుంది. 'డెటాల్' వాసన వస్తోంది. గదిలో మంచమూ, చిన్న టేబిలూ, ఓ ముక్కాలి పీట - ఇవన్నీ వున్నాయి! అతడి పుస్తకాలూ, హేంగర్లూ, టేబుల్ లైటూ, పడకకుర్చీ - అన్నీ హాల్లో వున్నాయి.

"సరోజా! ఏమిటిదంతా? నా గదిలో ఏదీ ముట్టుకోకూడదని ఎన్నిసార్లు చెప్పాలి? నన్నడక్కుండా నా వస్తువులన్నీ హాల్లో అక్కడా ఎవరు పడేయమన్నారూ?" అని కేకలేయసాగాడు శేషగిరి.

వంటింటినుండి సామ్రాజ్యమ్మ బయటకు వచ్చింది. "ఏ...అరవకు. అవతల గదిలో అమ్మాయి పండుకునివుంది! దాని ఆరోగ్యం ఏమో సరిగా వుంది," అని సామ్రాజ్యమ్మ, సరోజకు విశాలంగా గాలీ వెలుతురూ రాగల గది కావాలనీ, బాత్ రూముకు దగ్గరగా వుండడం చాల అవసరమనీ - కారణాలన్నీ వివరించేసరికి శేషగిరి మారు మాట్లాడకుండా ఒప్పేసుకున్నాడా మార్పుకు.

—ఆరోజు రాత్రి సరోజ హార్లిక్సు పుచ్చుకుని పడుకుంది. శేషగిరి చదువుతూ చదువుతూ నిద్రపోయాడు.

"శేషగిరీ...లే..."

———

"శేషగిరీ...లేవమంటుంటే...!" శేషగిరి లేచి కూచున్నాడు.

"వెళ్ళి డాక్టరుని తీసుకురా..."

"ఇప్పుడేం డాక్టరూ..పడుకో సరోజా!" అన్నాడు శేషగిరి సరిగా కళ్ళు చెవులూ తెరవకుండానే.

"నేను సామ్రాజ్యాన్ని...సరోజకి నొప్పులు ప్రారంభమయాయి...త్వరగా వెళ్ళి డాక్టరుని తీసుకురా!"

"ఏమిటీ!" అన్న శేషగిరి లేవడానికీ, చొక్కా తొడుక్కుని మూడోవీధిలో వున్న డాక్టరు గుమ్మంలో నిలబడ్డానికీ మధ్యకాలంలో గడియారంలోని పెద్దముల్లు రెండుమీదనుంచి మూడుకు సాగింది. చిన్నముల్లు ఐదుదగ్గర తారట్లాడుతూంది.

నౌకరు డాక్టరింటి తలుపుతీశాడు. శేషగిరి దూసుకుపోయాడు లోపలికి. డాక్టర్ భువనేశ్వరి వచ్చింది ఆవలిస్తూ—"హలో! రండి రండి! కూచోండి!"

"అబ్బే కూచోవడానికి వీలేదండీ! మా సరోజకు నొప్పులు ప్రారంభమయ్యాయి. మిమ్మల్ని వెంటనే పిల్చుకుని రమ్మంది మా పిన్ని..." అన్న శేషగిరికి వత్తి వచ్చినట్లయింది.

"దట్సాల్ రైట్! నేను నిన్న సాయంకాలం అమ్మాయిని చూసినప్పుడే అనుకున్నాను! పోదాం—కూచోండి," అంది డాక్టర్ చిరునవ్వుతో.

"అబ్బే, చాల అర్జంటండీ...

"అవునవును. నాకు తెలుసు! ఇదిగో ముఖం కడుక్కుని ఇంత టీ—తాగి వచ్చేస్తా...ఆగండి." అని మిస్ భువనేశ్వరి లోపలికి వెళ్ళింది.


"హారి...నీ! అక్కడ కొంపలంటుకు పోతున్నాయమ్మా అంటే - టీ తాగి వస్తానంటుందేం! ఇదేం డాక్టరూ...ఈ సారి ఇదేదో అయిపోతే ఈమె మొహం కూడా చూడకూడదు," అని తీర్మానించుకున్నాడు శేషగిరి. అతనికి అక్కడ కూచో బుద్ధి కాలేదు. 'ఎంతకూ బయటకురాదేం ఈ పుణ్యవతి!' అని క్షణానికోసారి విసుక్కున్నాడు.

"రిక్షా తెచ్చావా?..." అంది హాల్లోకి వచ్చిన డాక్టర్.

"రిక్షా...ఏదీ...ఓ...రిక్షా...అబ్బే...తేలేదండి!" భువనేశ్వరికి కాస్త చిరాకు కలిగింది: చిరాకులోనే చిరునవ్వు నవ్వింది.

"ఊ...సరే! మీ ఇల్లు - దగ్గరేగా! నడిచివెడదాం! దయచేసి ఈ 'బేగ్' పట్టుకొస్తారూ?" అంది డాక్టర్ భువనేశ్వరి.

(47-వ పేజీ చూడండి)



# ★ శ్రీ. సౌ. చి ★

(35-వ పేజీ తరువాయి)

సామ్రాజ్యమ్మ ప్రశ్నలు వింటూనేవున్న శేషగిరికి ఆ రేగ కేవలం పీడకలలాయిలా అనిపించింది.

"ఏమండీ డాక్టరుగారూ! సరోజకు ఏమీ కాదుగద?"

"అబ్బే, ఏమీ ఫరవాలేదండీ..."

"అది చాల బలహీనం మనిషండీ...!"

"అందుకనేగా మా డోసెలనుండీ... విటమిన్లూ, లివర్ ఎక్స్‌ట్రాక్ట్‌లూ బాగా ఇచ్చింది"

"ఏవిటోనండి...అపశకునమనీ...అదనీ..."

"అవన్నీ ఏమీ వుండవండి. సరోజ ప్రసవం చాల 'స్మూత్'గా జరిగిపోతుంది!"

"మీరిలాగే అంటారులెండి. సరోజ ఇంతకు ముందెప్పుడూ—"

"—ప్రసవించ లేదంటారు." అని నీళ్ళ గ్లాసులో థర్మామీటరు కడుగుతూ నవ్వింది డాక్టరు భువనేశ్వరి. "మిస్టర్. శేషగిరీ! నేనుండడం-అందుకేగా! సరోజ ప్రసవం సుఖంగా జరిపించే పూచీనాది! మీరు ఆ విషయం నాకు వదిలేసి నిశ్చింతగా వుండండీ!"

"థాంక్స్" అన్న శేషగిరి మనసు—భువనేశ్వరి అంటే సామ్రాజ్యమ్మ పిన్ని తర్వాత అవిడవంటిది అని అంచనా వేసుకుంది. అసలామె నుదుటిమీద ముడతలవెనక ఎంత విజ్ఞానమూ, ఎంత అనుభవమూ దాగివున్నాయో! భువనేశ్వరి ఘనపరిమాణం చూస్తుంటేనే ఒకవిధమయిన మనోధైర్యం కల్గుతుందని కూడా శేషగిరి అనుకున్నాడు!

ఇల్లు చేరారు.

—గడియారం ఆరుకొట్టింది. శేషగిరి హాల్లోనుండి వసారాలో అక్కడనుండి గుమ్మందగరకూ...మళ్ళీ వసారాద్వారా హాల్లోకీ తిరుగుతున్నాడు. ఈ తిరగడంలో కొత్త ఎత్తుతక్కువయిన వసారా గుమ్మం ఒకటికి రెండుసార్లు పలకరించింది; కాని శేషగిరి వినిపించుకోలేదు. హాల్లో తన గదిలో.. సరోజ..."అమ్మా... అబ్బా... అమ్మయ్యా.. అయ్యో...వ్...అబ్బా—" అని పెడుతున్న కేకలు శేషగిరికి ముక్కలు ముక్కలుగా వినబడుతున్నాయి. తను ప్రక్కనవుండీ తన సరోజకి ఏమీ చేయలేకపోతున్నానే అన్న స్వయంకల్పిత ఆలోచనాగ్ని అతణ్ణి దహించసాగింది... "ఈసారి ఇది అయిపోతే...ఇహ ఎప్పుడూ ప్రసవాలూ అవీ లేకుండా చూడాలి! తన సరోజ వుంటే చాలు అనుకుంటున్న శేషగిరి వేన్నీళ్ళకని వంటింటోకి వెడుతున్న సామ్రాజ్యమ్మను చూసి ఆమె ప్రక్కకు చేరాడు.

"పిన్నిగారూ! పిన్నిగారూ! సరోజకెలావుందీ?"

"అంతా ఇంకోగంట!"

"నాకేమో దిగులుగా వుందండీ!"

"సామ్రాజ్యమ్మ పిన్ని—గాజులున్న తన లావుపాటి హస్తాన్ని శేషగిరి వీపుమీద వుంచి-"ఏమీ ఫరవాలేదబ్బాయి! సరోజకేమీ భయంలేదు. డాక్టరుండి-చూస్తున్నారు" అంటుంటే శేషగిరి కళ్ళలోకి నీళ్ళు రమ్మంటావా వద్దంటావా అంటున్నాయి.

"అసలు నీవిక్కడ వుండి బాధపడ్డం ఎందుకు? అలా బయటికి వెళ్ళి ఇంత కాఫీ అదీ ముగించుకుని నెమ్మదిగా ఇంకో గంటలో రా... వెళ్ళు"

"సరే..."

"అన్నట్టు—ఇంత కలకండా అదీ పట్టుకురా అబ్బాయి... తర్వాత అందరికీ పంచిపెట్టాలి."

"సరోజకేదయినా—"

"పిచ్చివాడా! ఇప్పుడు సరోజకేమీ అక్కర్లేదు. నీవెళ్ళరా!"

—అలా తిరిగి ఒక యుగం తర్వాత శేషగిరి వెనక్కి వచ్చాడు. ఇంటో గడియారం అరఘంట మాత్రమే ముందుకు నడిచిందని చూడగల పరిస్థితిలో లేడతడు. కాఫీలాటిదేదో తాగినట్లు కాలిపోయిన అతడి నాలుక చెబుతోంది. మళ్ళీ వసారా గుండా గుమ్మానికి హాల్లోకి తిరగసాగాడు. అతడి కాలికేదయినా మీటరుంటే కనీసం అయిదారు మైళ్ళు చూపించేది.

"కెవ్"—మన్న శబ్దం వినిపించింది. గుళ్ళలో ప్రసాదం పంచిపెట్టేవారిలా సామ్రాజ్యమ్మ నాలుగయిదు బట్టల్ని చేతులలో పత్తి పట్టుకు గోడవక్క వస్తుంటే ఒక్క దూకులో శేషగిరి ఆమె పక్కకు చేరాడు. ఆ బట్టల్లోకి తొంగిచూశాడు.

గభుక్కున ఆ బట్టలను అతడి దృష్టి నుండి తప్పించేసి—"అప్పుడే తొందరేమిటో! అంతా ఇంకో పావుగంట...!—అన్నట్టు కలకండ ఏదీ?" అని అడుగుతూ సమాధానానికక్కడ ఆగకుండా సామ్రాజ్యమ్మ యమస్పీడులో వెళ్ళిపోతుంటే-కలకండ మరిచానని చెప్పడానికి మరిచిన శేషగిరి—ఆమెను దేవదూతలా చూశాడు... గుమ్మం దగరకు చేరాడు... వీధిలోకి చూశాడు.

ఎదురింటి గుమ్మంలో? ఇల్లాలు ముగ్గు పెడుతోంది. అవిడ కొంగు నడుముకి కట్టుకుని మూడేళ్ళబ్బాయి, ఇందాకటి కొవ్వుస్వరంతో ఏడుస్తున్నాడు. వాళ్ళమ్మ వేస్తున్న ముగ్గుపూర్తవుతున్నకొద్దీ అబ్బాయి ఏడుపు తగ్గుతోంది. ఇంతలోకే ఒక అరుపు అలా వెళ్ళింది. ఆమె తటాలున అబ్బాయిని చేతి చుట్టులోకి తీసుకుంది.

"మిస్టర్ శేషగిరీ—" శేషగిరి ఒక్క దూకులో హాలుచేరాడు. "—కంగ్రాచ్యులేషన్స్! సరోజా ఓకే! బాయ్ డెలివర్!!" అని టెలిగ్రాఫ్ ఇంగ్లీషులో, నవ్వుతో చేతులు తుడుచుకుంటున్న డాక్టరు భువనేశ్వరి అంటుంటే వంటింట్లోకి గ్లాసుతో వెడుతున్న సామ్రాజ్యమ్మ శేషగిరిని చూసింది.

"చిన్ని కృష్ణయ్య తండ్రివాడు! చిన్ని కృష్ణయ్యా!" అంటున్న సామ్రాజ్యమ్మను తోసుకుని సరోజవున్న గది గుమ్మందగ్గరకు పరుగెత్తాడు శేషగిరి.

అతడిలోని—'తండ్రి'ని చూసి భువనేశ్వరి విజ్ఞానమూ, సామ్రాజ్యమ్మ అనుభవమూ, నవ్వుకున్నాయి.

గుమ్మందాటి లోపలి కడుగు పెట్టాడు శేషగిరి. నెమ్మదిగా సరోజ మంచం ప్రక్కకెళ్ళి నిల్చున్నాడు.

సరోజ ఎక్కడో దూరంనుంచి చూసినట్టు చూసింది. ఆమె కళ్ళలో—హిమాలయాలూ, భయంకరాలూ, ఇంద్ర ధనుస్సులూ, నందనవనాలూ—తొంగించాయి. పాలల్లో పంచదారలాటి లేత దరహాసం ఆమె పెదవులమీద—విరిసింది. ఆమె తన చూపుతో శేషగిరి చూపును మళ్ళించింది.

తెల్లటి గుడ్డలమధ్య, రాగి చెంబులాటి తలతో నీలపు రక్తనాళాలమీద ఉలిపొరలాటి చర్మంతో, ఇటూ అటూ కదులుతూ, కండ్లను తెరుస్తూ, మూస్తూ, బుల్లి చేతులనూ బుల్లి కాళ్ళనూ విసురుతూ, నెమ్మదిగా ఏడుస్తూ కనుపించాడు. వరాల శేషగిరి పుత్రుడు—చిరంజీవి!

"మహేశ్వర్!" అన్నాడు శేషగిరి మెల్లగా అతి నెమ్మదిగా. ఏదో రహస్యం తెలిసిపోయిన సంతోషం సరోజకళ్ళలో ప్రతిఫలించింది.

"అబ్బాయ్! ముందటెళ్ళి—ఆ డాక్టరిని పంపించూ...తర్వాతా...నామకరణం అదీ రాయించడానికి సిద్ధాంతులవారిని పిలుచుకురా! వారిలోనే మీ నాన్నగారికీ, మామయ్యకూ 'టెలిగ్రాఫు' లిప్పించేసేయ్! ఇక మగవాళ్ళూ...కొత్త..." అని ఏకరువు పెడుతున్న సామ్రాజ్యమ్మ—

శ్రీ. శేషగిరి
సౌ సరోజ
చి. మహేశ్వర్-ల లోకంలోకి రాలేకపోయింది. ★